## సాంఘిక శాస్త్రం నమూనా ప్రశ్నాపత్రం-1
## పేపర్-1

**10వ తరగతి** **మార్కులు: 40**

**సమయం: 2.45గం.లు**

**సాధారణ సూచనలు:**

i. ఈ ప్రశ్నపత్రంలో మూడు (i,ii,iii) సెక్షన్‌లున్నాయి.

ii . అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయుము.

iii. సెక్షన్-iii లో అంతర్గత వెసలుబాటు కలదు.

iv. మీకివ్వబడిన 2.45ని. సమయంలో 15ని. సమయం ప్రశ్నపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి కేటాయించబడింది.

### పార్ట్-ఎ విభాగం-1

7 × 1 = 7మా

సూచనలు:

i .అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.


ii . ప్రతి ప్రశ్నకు 1 మార్కు.

iii. సమాధానం 1 లేదా 2 వాక్యాలలో రాయండి.

1. అగ్నిపర్వతాల కారణంగా ఏర్పడిన భారతదేశపు దీవులు ఏవి?
2. హిమాచల్ ప్రదేశ్‌లో లింగ వివక్షత తక్కువగా ఉండుటకు గల కారణం చెప్పండి?
3. అవ్యవస్థీకృత రంగం అనగానేమి? ఒక ఉదాహరణలిమ్ము.
4. భారతీయుల అంతర్జాతీయ వలసలను పర్యవేక్షించే చట్టం ఏది?
5. హరితహారం పథకాన్ని ప్రశంసిస్తూ ఏవైనా మూడు నినాదాలు రాయుము.

కింది పట్టికను గమనించి 6,7 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

గ్రాఫ్ 2



6. పై పట్టికలో 87శాతం రైతుల సాగు విస్తీర్ణం ఎంత?
7. పై పట్టిక ఆధారంగా మీకు అవగతమైన విషయమేమిటో 1 లేదా 2 వాక్యాలలో రాయండి.

విభాగం – 2 $6 \times 2 = 12$మా

సూచనలు:


i . అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు

iii. సమాధానం 4లేదా5 వాక్యాలలో రాయండి.

8. భూగోళం వేడెక్కడంలో మానవుని పాత్రను తెలపండి?
9. తెలంగాణ అవుట్ లైన్ పటం గీసి చుట్టుప్రక్కల రాష్ట్రాలను గుర్తించుము.
10. భూగర్భజలాలు అందరికీ చెందిన వనరులు– మీ అభిప్రాయాన్ని వివరించండి.
11. భారతదేశంలోని కేరళ వంటి కొన్ని ప్రాంతాలలో లింగ నిష్పత్తి మెరుగ్గ ఉంది. దీన్ని నీవెలా ప్రశంసిస్తావు.
12. శ్రామికులు ఉత్పత్తికి అవసరమైన వనరు? ఈ వాక్యాన్ని మీరెలా సమర్థిస్తారు?
13. భారతదేశం నైరుతి రుతుపవనాల ప్రవేశం.

ప్రక్కనున్న భారతదేశపు పటం ఆధారంగా నైరుతి ఋతుపవనాలు కేరళ మరియు తెలంగాణలో ఏయే తేదీలలో ప్రవేశిస్తున్నాయో రాయండి.




www.sakshieducation.com

విభాగం–3 $4 \times 4 = 16$మా

సూచనలు:

i. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు

iii. సమాధానం 8 లేదా 10 వాక్యాలలో రాయండి.

iv. ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు కలదు. ఏదేని ఒకదానిని ఎన్నుకొని సమాధానం రాయుము.

14. ఎ. కింది పేరాగ్రాఫ్ చదివి వ్యాఖ్యానించండి.

ప్రపంచ వాణిజ్య సంస్థ అందరూ స్వేచ్ఛా వాణిజ్యం చేసేలా చూడాలి. ఐతే ఆచరణలో అభివృద్ధి చెందిన దేశాలు అన్యాయపూరిత వాణిజ్య అవరోధాలను ఇంకా కొనసాగిస్తున్నాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ నియమాలు అభివృద్ధి చెందుతున్న దేశాలను వాణిజ్య అవరోధాలను తొలగించాలని ఒత్తిడి చేస్తున్నాయి. వ్యవసాయ ఉత్పత్తుల్లో వాణిజ్యంపై ప్రస్తుతం జరుగుతున్న చర్చ దీనికి ఉదాహరణ.

(లేదా)

బి. గత 50సం.లో అభివృద్ధి చెందిన దేశాలలో పారిశ్రామిక రంగం నుంచి సేవల రంగానికి ప్రాధాన్యత మారుతుంది. మొత్తం ఉత్పత్తిలో సేవారంగం ప్రముఖ స్థానంలో ఉంది. పనిచేసే వాళ్ళల్లో కూడా ఇప్పుడు ఎక్కువమంది సేవల రంగంలో ఉపాధి పొందుతున్నారు. ఉత్పాదక కార్యకలాపాల్లో అధికభాగం ఇప్పుడు వస్తువుల ఉత్పత్తి కాకుండా సేవలు అందించంలో ఉన్నాయి. అన్ని అభివృద్ధి చెందిన దేశాలలో ఇదేతీరు కనబడుతోంది. భారతదేశంలో కూడా ఇలాగే జరుగుతుందా లేదా భిన్నంగా ఉందా?

15.

ఎ) స్థూల దేశీయోత్పత్తిలో అవ్యవస్థీకృత రంగం యొక్క పాత్రను విశ్లేషించుము.

(లేదా)

బి) ప్రపంచీకరణకు సాంకేతిక పరిజ్ఞానం ముఖ్య కారణం సమర్థింపుము.

(లేదా)

హిమాలయాల ప్రాముఖ్యతను వివరింపుము (లేదా) హిమాలయాలు పర్వతాలే కాదు భారతదేశానికి వరాలు సమర్థింపుము.

16.


ఎ)

| పట్టిక 2 : రెండు దేశాలను పోల్చటం | | | | | | |
|---|---|---|---|---|---|---|
| దేశం | పౌరుల నెలసరి ఆదాయం (రూపాయలలో) | | | | | |
| | I | II | III | IV | V | సగటు |
| దేశం 'క' | 9500 | 10500 | 9800 | 10000 | 10200 | |
| దేశం 'గ' | 500 | 500 | 500 | 500 | 48000 | |

పై పట్టికను గమనించి ఇందులో మనదేశ పరిస్థితి క దేశమా? గ దేశమా విశ్లేషిస్తూ రాయండి?

(లేదా)

బి)




1) ఏ సంవత్సరంలో లింగ నిష్పత్తి మరింత తక్కువగా ఉంది?
2) ఏ సంవత్సరంలో లింగ నిష్పత్తి మెరుగుగా ఉంది?
3) పైనున్న గ్రాఫ్ దేన్ని గురించి తెలియజేస్తుంది
4) భారతదేశంలో లింగ నిష్పత్తి ఆందోళన కలిగిస్తుంది. దీనికి కారణాలు ఏమై ఉంటాయి

17. ఎ) కింది ప్రాంతాలను మీకివ్వబడిన భారతదేశ పటంలో గుర్తించుము.

1) ఎవరెస్ట్ శిఖరం 2) ముంబై

3) బంగాళాఖాతం 4) లక్షదీవులు

బి) 1) అనైముడి శిఖరం 2) పశ్చిమ బెంగాల్

3) పశ్చిమ కనుమలు 4) కృష్ణా నది

పార్ట్ -బి 5 మా

సమయం: 30 నిమిషాలు

సూచనలు:

i . అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii. ప్రతి ప్రశ్నకు 1/2 మార్కు

iii. ప్రతి ప్రశ్నకు నాలుగు (ఎ, బి, సి, డి) సమాధానాలు ఇవ్వబడినాయి. సరైన సమాధానాన్ని ఎన్నుకొని బ్రాకెట్లలో రాయుము.

1. భారతదేశాన్ని ఉత్తర, దక్షిణ భాగాలుగా వేరు చేస్తున్న పర్వత శ్రేణులు?
   ఎ) ఆరావళి పర్వతాలు బి) వింధ్య సాత్పురా పర్వతాలు
   సి) నీలగిరి కొండలు డి) హిమాలయాలు
2. సర్కార్ తీరం ఏ రాష్ట్రంలో విస్తరించి ఉంది?
   ఎ) కర్ణాటక బి) తమిళనాడు
   సి) ఆంధ్రప్రదేశ్ డి) ఒడిసా
3. ఈ రాష్ట్రంలో పాఠశాల విద్య విప్లవంగా పరిగణించబడుతుంది?
   ఎ) హిమాచల్ ప్రదేశ్ బి) గుజరాత్
   సి) తెలంగాణ డి) న్యూఢిల్లీ
4. ప్రకృతి ప్రధానపాత్ర వహించే రంగం?
   ఎ) సేవల రంగం బి) పరిశ్రమల రంగం
   సి) ఎ, బి డి) వ్యవసాయ రంగం
5. నైరుతి రుతుపవన కాలంలో వర్షచ్ఛాయ ప్రాంతం?
   ఎ) దక్కన్ పీఠభూమి తూర్పు అంచు
   బి) జమ్మూ - కాశ్మీర్
   సి) ఉత్తర మైదానాలు
   డి) బ్రహ్మపుత్ర లోయ
6. రసాయనిక ఎరువులు పురుగు మందులను నిషేధించే సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న రాష్ట్రం?
   ఎ) మేఘాలయ బి) సిక్కిం
   సి) అరుణాచల్ ప్రదేశ్ డి) త్రిపుర

www.sakshieducation.com

7. ఎఫ్.సి.ఐ. అనగా

ఎ) భారత వ్యవసాయ సంస్థ

బి) భారత ప్రభుత్వ వ్యవస్థ

సి) భారత నిల్వల వ్యవస్థ

డి) భారత ఆహార సంస్థ

8. పోర్ట్ మోటార్స్ కంపెనీ భారతదేశం నుంచి కార్లను ఈ దేశానికి ఎగుమతి చేస్తోంది?

ఎ) ఇంగాండ్ బి) జపాన్

సి) దక్షిణాఫ్రికా డి) అమెరికా

9. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్కడ కలదు?

ఎ) చెన్నై బి) న్యూఢిల్లీ

సి) ముంబై డి) కోల్‌కతా

10. ప్రపంచంలోకెల్లా అత్యంత పెద్ద పాఠశాల భోజన పథకం కింది ఏ దేశంలో అమలవుతుంది?

ఎ) రష్యా బి) ఫ్రాన్స్

సి) అమెరికా డి) భారతదేశం

www.sakshieducation.com

www.sakshieducation.com